# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 06-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 354 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### భారత్ చేరుకున్న వలసదారుల విమానం

అగ్రరాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే.

### నెట్‌ఫ్లిక్స్‌లోనూ దూసుకెళ్తున్న 'పుష్ప-2'

థియేటర్లలో కలెక్షన్ల సునామీ సృష్టించిన 'పుష్ప-2: ది రూల్' సినిమా ఓటీటీలోనూ దూసుకెళ్తోంది. జనవరి 30 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ రికార్డు స్థాయిలో వ్యూస్ దక్కించుకుంటోంది. ఓటీటీలోకి వచ్చినప్పటి నుంచి వ్యూస్ పరంగా టాప్‌లో ఉన్న 'పుష్ప-2' తాజాగా ఏడు దేశాల్లో నం.1 స్థానాన్ని కైవసం చేసుకుంది.

# ప్రయాగ్ రాజ్‌లో ప్రధాని మోదీ...

## త్రివేణి సంగమంలో పుణ్యస్నానం..

- మహాకుంభమేళాలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి త్రివేణి సంగమానికి వెళ్లారు
- ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రధాని మోదీ
- భీష్మ అష్టమి రోజున ప్రయాగ్ రాజ్ కు ప్రధాని మోదీ



ఫిబ్రవరి5,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. ఉదయం ప్రయాగ్ రాజ్ కు చేరుకున్న ప్రధాని.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి త్రివేణి సంగమానికి వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో సంగం ఘాట్ కు చేరుకున్నారు. ఆ సమయంలో ప్రధానమంత్రి మహాకుంభమేళా ప్రాంతం గురించి సీఎం యోగి నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆ తర్వాత సంగం ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు.



# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన రాష్ట్రపతి.....

- మొత్తం 70 స్థానాలకు ఒకే విడత ఎన్నికలు
- పోలింగ్ బూత్ లకు క్యూ కట్టిన ప్రముఖులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5,(నిజం చెపుతాం) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ప్రెసిడెంట్ ఎస్టేట్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ముర్ము ఓటేశారు. అలాగే కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఇతర ప్రముఖులు పోలింగ్ బూత్ లకు క్యూ కట్టారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఢిల్లీ అసెంబ్లీలో 70 సీట్లు ఉండగా అన్నింటికీ ఒకే విడతలో పోలింగ్ జరుగుతోంది.

# శభాష్ త్రిష...

## రూ.1 కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

- ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిష
- త్రిషకు రూ.1 కోటి నజరానా ప్రకటించిన రేవంత్ రెడ్డి
- మరో ముగ్గురికి రూ.10 లక్షల చొప్పున ప్రకటించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్,ఫిబ్రవరి5,(నిజం చెపుతాం) ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్?లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణి గొంగడి త్రిషకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1 కోటి నజరానా ప్రకటించారు. అండర్-19 ప్రపంచ కప్ జట్టులోని మరో సభ్యురాలు ధృతి కేసరి, జట్టు ప్రధాన కోచ్ నౌషీన్, శిక్షకురాలు షాలినిలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. గొంగడి త్రిష ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెను సత్కరించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. టీ20 ప్రపంచ కప్ టోర్నీ ఆరంభం నుండి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో త్రిష భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది.

# తీన్మార్ మల్లన్న మా పార్టీనా, కాదా నిర్ణయించుకోవాలి


- తీన్మార్ మల్లన్న గెలుపు కోసం చాలా కష్టపడ్డామన్న సీతక్క
- పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లో మాట్లాడాలని సూచన
- కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమన్న మంత్రి




హైదరాబాద్,ఫిబ్రవరి5,(నిజం చెపుతాం) సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న తమ పార్టీకి చెందిన వారో కాదో ఆయనే నిర్ణయించుకోవాలని ఆమె అన్నారు.

### తెలంగాణ టెట్ ఫలితాలు రిలీజ్..

- ఈ ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు
- ఫలితాలను విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగిత
- ఈ ఎగ్జామ్స్ కు 1,35,802 మంది హాజరు
- వీరిలో 42,384 (31.21 శాతం) మంది అర్హత సాధించినట్లు అధికారుల వెల్లడి




హైదరాబాద్,ఫిబ్రవరి5,(నిజం చెపుతాం) తెలంగాణ టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ కార్యదర్శి యోగిత ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు జరిగాయి. ఈ ఎగ్జామ్స్ కు 1,35,802 మంది హాజరయ్యారు. వీరిలో 42,384 (31.21 శాతం) మంది అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, తెలంగాణ టెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. 1 నుంచి 5 తరగతులకు ఉపాధ్యాయులుగా ఉండాలనుకునే అభ్యర్థులు పేపర్-1ని... 6 నుంచి 8 తరగతులకు ఉపాధ్యాయులుగా ఉండాలనుకునే వారు పేపర్-2ను ఎంపిక చేసుకుంటారు.

# ఈ నెల 10న కొడంగల్‌లో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్ష..

- కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో రైతు నిరసన దీక్ష
- రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దీక్ష
- రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ బూటకమని ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శ
- రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ బూటకం
- బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలను ప్రచారం
- - బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి5,(నిజంచెపుతాం)కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఈ నెల 10వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష జరగనుంది. ఈ రైతు నిరసన దీక్షలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పాల్గొననున్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఈ దీక్షను నిర్వహించనుంది.

### రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ బూటకం: కేటీఆర్..

బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలను ప్రచారం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన బీసీ డిక్లరేషన్ వందశాతం అబద్ధమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, గ్యారెంటీలు, డిక్లరేషన్లన్నీ బూటకమని ఎద్దేవా చేశారు. ఆయన తన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకుంటే మంచిదని అన్నారు. నిన్నటి అసెంబ్లీ సమావేశం ద్వారా తెలంగాణ ప్రజలకు రెండు విషయాలు అర్థమయ్యాయని కేటీఆర్ అన్నారు. ఏడాదికి పైగా పాలన చేస్తున్న ప్రభుత్వానికి ఏ అంశం పైనా స్పష్టత లేదని, బీసీ డిక్లరేషన్ పేరుతో అబద్ధాలు చెప్పిందని తేలిపోయిందని ఆయన అన్నారు. అసెంబ్లీలో సమర్పించిన డేటాపై ప్రభుత్వానికి ఏమాత్రం స్పష్టత లేదని విమర్శించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని నిన్నటితో తేలిపోయిందని ఆయన అన్నారు. రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నిస్సిగ్గుగా యూ టర్న్ తీసుకుందని విమర్శించారు. కేంద్రంపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలన్నీ బూటకమేనని తేలిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# న్మార్ మల్లన్నకు కాంగ్రెస్ షోకాజ్ నోటీసు



- కుల గణనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యల నేపథ్యంలో నోటీసులు
- కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగిందన్న మహేశ్ కుమార్ గౌడ్
- పార్టీలో ఎవరు గీత దాటినా క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్న టీపీసీసీ చీఫ్

హైదరాబాద్,ఫిబ్రవరి5,(నిజం చెపుతాం) కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ బుధవారం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. కుల గణన సర్వేను తప్పుబడుతూ అభ్యంతరకరమైన భాషతో విమర్శలు చేయడం, కుల గణన ఫారంను దగ్ధం చేయడంపై వివరణ ఇవ్వాలంటూ ఈ నోటీసుల్లో పేర్కొంది.

### కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగింది: మహేశ్ కుమార్ గౌడ్..

కుల గణన శాస్త్రీయ పద్ధతిలోనే జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆయన తెలిపారు. బీసీ సంఘాలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు రాజకీయ నాయకుల ట్రాప్‌లో పడవద్దని విజ్ఞప్తి చేశారు.

## తీన్మార్ మల్లన్న మా పార్టీనా, కాదా నిర్ణయించుకోవాలి: సీతక్క ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి..**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం తాము ఎంతో కష్టపడ్డామని ఆమె పేర్కొన్నారు. పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలని సూచించారు.ఆయన ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే పార్టీ నిర్వహించే సమావేశాలకు వచ్చి ప్రశ్నించవచ్చునని ఆమె అన్నారు. ఆయనకు ఎలాంటి అనుమానం ఉన్నా వచ్చి నిలదీయవచ్చునన్నారు. కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కుల గణన నివేదిక తప్పుల తడక అని, దానిని తీన్మార్ మల్లన్న కాల్చివేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బీసీలకు న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందించారు.కుల గణనలో తప్పులు జరిగాయని విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కూడా మంత్రి స్పందించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు కుల గణనలో పాల్గొనలేదన్నారు. సర్వేలో భాగస్వాములు కాని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దేశంలోనే తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేసిందని, ఇది దేశానికి దిక్సూచి అని ఆమె అన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలి

**- బడ్జెట్ లో కార్మిక సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలి.**
**- మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి.**

ఆలేరు ఫిబ్రవరి 5 (నిజం చెపుతాం)కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా ముందుకు తెచ్చి కార్మిక వర్గానికి ద్రోహం చేసే లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని,దేశ రైతాంగానికి నష్టకరమైన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ మరియు రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య లు మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,3 రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆలేరు లో కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా జనార్ధన్,రాజయ్య మాట్లాడుతూ,కార్మిల సంక్షేమానికి బడ్జెట్ లో అధిక నిధులను కేటాయించాలని,కనీస వేతనం 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని గ్యారెంటీ చేయాలని,కార్మికులకు 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మంగా నర్సింహులు,కేమిడి ఉప్పలయ్య,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య,కల్లెపు అడవయ్య,ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,జిల్లా నాయకులు పి.రాఘవ రెడ్డి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి



శ్రీనివాస్,చిరబోయిన కొమురయ్య,తెడ్డు ఆంజనేయులు,ఎంఏ.ఎగ్బాల్,వడ్డేమాన బాలరాజు,వరిమడ్ల శ్రీనివాస్,కొమ్మిడి గోపాల్ రెడ్డి,కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి,గోవింద్ పరమేష్,నమిలి అంజిబాబు,బుడిగే సిద్ధులు,చిరబోయిన బాలయ్య,పర్మెండ్ల బాబు,కొమ్మిడి నర్సింహులు,కొమ్మిడి గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భావనా ఋషి బద్రావతి దేవిల రథోత్సవం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి5,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం 26వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ శ్రీ భవన రుషిభద్రావతి కళ్యాణం అనంతరం ఈ రోజు పూర్ణ హెూమం,రథోత్సవం ఊరోగింపు నిర్వహించారు.అనంతరం మార్కండేశ్వర స్వామి శతకటాభిషేకం గ్రామ మహిళలచే నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సురెపెల్లి కుచెలు,ఉపాధ్యక్షులు చెరిపెల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజరత్నం, కార్యదర్శి గుర్రం వెంకటేశం,కోశాధికారి ఏలె నరసింహ్మ,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి మాకం శ్రీనివాసులు,కర్నాటి నవీన్ కుమార్,సభ్యులు మాకం యాదగిరి,దోర్నాల అంజయ్య,గంజి రాములు,మాకం రామకృష్ణ,సూరపల్లి రాములు,సింగం బిక్షపతి,సూరపెల్లి జోహార్,సింగం కృష్ణ,భక్తులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో భగ్గుమన్న మాల మహానాడు...

**-ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**
**-మాలలకు తీవ్ర అన్యాయం**
**-ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలి**
**-మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్**

వలిగొండ ఫిబ్రవరి 5 (నిజం చెపుతాం)ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం అనేది రాజ్యాంగానికి విరుద్ధమనని, మాలల ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. మాలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని ఈ వర్గీకరణను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల్లో వర్గీకరణ చేయకముందే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ఎందుకు చూపిస్తున్నారో మాలలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని గమనిస్తున్న మాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటూ వర్గీకరణ విషయంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఎలాంటి స్పష్టమైన వైఖరి తెలియజేయకపోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఇకనైనా మాలలను దృష్టిలో ఉంచుకొని వర్గీకరణను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు నీలం నరేందర్, ఉపాధ్యక్షులు బుంగ శేఖర్, పుర్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులు కట్ట సురేష్, వలమల బిక్షపతి, జై భీమ్ సేన అధ్యక్షులు వలమల రత్నయ్య, చిత్తాపురం గ్రామ అధ్యక్షులు వలమల కృష్ణ, కట్ట దానయ్య, మద్దెల వెంకటేశం, పట్టేటి వీరయ్య, పెరుమాండ్ల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీశ్రీ భావన ఋషి భద్రావతి కళ్యాణం మహెూత్సవం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి5,(నిజం చెపుతాం):శ్రీ మార్కండేశ్వర దేవాలయంల 26వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం రోజు ఘనంగా యజ్ఞంలు,పూజలు నిర్వహించారు,అనంతరం మహా అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమను నాంపల్లి మహేష్ నిర్వహించారు,రాత్రి శ్రీ శ్రీ భావన ఋషి భద్రావతి కళ్యాణం గాజుల శ్రీనివాస్ పంతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కండేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేలు,ఉపాధ్యక్షులు చేరిపల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజరత్నం,ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్,కోశాధికారి ఏల నరసింహ సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శిలు మాకం శ్రీనివాస్ కర్నాటి నవీన్ కుమార్,కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి,దోర్నాల అంజయ్య గంజి రాములు,మాకం రామకృష్ణ సూరపల్లి రాములు,సింగం బిక్షపతి,పున్న విజయ్ కుమార్,సురేపల్లి జవహర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**-బిల్లులు చెల్లించకుంటే పంచాయితీ ఎన్నికలను అడ్డుకుంటాం**
**-సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి**

రాజాపేట,ఫిబ్రవరి5 (నిజంచెపుతాం) మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఉరి తాళ్లతో సచివాలయం ముట్టడికి వెళ్లిన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వమే ఏర్పడి 14 నెలలు గడుస్తున్న పెండింగ్ బిల్లులు ఇంతవరకు విడుదల చేయలేదని, అప్పులు తెచ్చి పనులు చేసిన మాకు ఆత్మహత్యలే శరణ్యమని, సచివాలయం ముట్టడికి వెళ్లిన



తమను కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు.



ప్రభుత్వం వెంటనే తమ పెండింగ్ బిల్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పంచాయతీ ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## ట్రస్మ జిల్లా అధ్యక్షునిగా వెంకటేష్ గౌడ్

వలిగొండ ఫిబ్రవరి 5 (నిజం చెపుతాం)ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ ఎన్నికలు మంగళవారం సాయంత్రం స్థానిక దివ్యభాల విద్యాలయంలో జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన పాలకూర వెంకటేశం గౌడ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సారథ్యంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గాదె సోమిరెడ్డి, జిల్లా గౌరవ సలహాదారుగా మెరుగు మధు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీరాములు, మహిళా కార్యదర్శిగా వెల్దుర్తి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా వంగూరు పాండు,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కృష్ణంరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండవీటి మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున మల్లారెడ్డి, సింగన బోయిన సత్యనారాయణ, మల్లికార్జున్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకూర వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.త్వరలో జిల్లాలోని రెండు రెవెన్యూ డివిజన్ కమిటీలు పూర్తిస్థాయి జిల్లా కమిటీ నియామకం జరగనున్నదనీ ఆయన తెలియజేశారు.




## కబడ్డి మెన్ ఛాంపియన్షిప్లో ఘన విజయం సాధించిన యాదాద్రి జట్టు



ఆలేరు ఫిబ్రవరి 5 (నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతున్న 71వ కబడ్డి సీనియర్ మెన్ ఛాంపియన్షిప్ లో భాగంగా ప్రీ కోటర్ ఫైనల్ లో పెద్ద పెల్లి పైన (28/36) 10 పాయింట్లు తో, మరో మ్యాచ్లో ములుగుపై (23/55) 32 పాయింట్ల తో ప్రీ కోటర్ ఫైనాన్స్ యాదాద్రి జట్టు ఘన విజయం సాధించిందని యాదాద్రి భువనగిరి కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారిని కబడ్డి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ యాదవ్,కోశాధికారి గందమల్ల కుమార్,సహాయ కార్యదర్శి చిందం విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.ఇట్టి జట్టులో పూల చంద్రకుమార్ (కెప్టెన్) వెంకట్ యాదవ్,లింగస్వామి వెంకటేష్,ఆదిత్య,వరుణ్ గౌడ్,ఆనంద్,అజయ్,శివ కర్ణాకర్,రమేష్,అశోక్ మరియు మేనేజర్ మహేష్ లు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం: సుబ్బూరి శ్రీనివాస్

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి5(నిజంచెపుతాం) ఎంత జనాభాకు అంత వాటా.. ఇదే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మాట అని తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే స్పూర్తితో పని చేస్తోందని.కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సుబ్బూరు శ్రీనివాస్ బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహించిన,విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. శాసనసభ సమావేశంలో సమగ్ర కుటుంబ కుల గణన సర్వేలో శాసనసభలో కులం కుశంగా చర్చించి శాసనసభ్యుల అందరి అభిప్రాయంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ఎంతో శ్రమించి ఓర్పు నేర్పుతో శాసన సభ్యుల అందరి అభిప్రాయాలను పరిశీలించి సాహెూసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్



సేవా దళ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఉప్పునూతల రాజశేఖర్, అంకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి5, (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పుట్టినరోజు సందర్భంగా నవీన హాస్పిటల్ హస్తినాపురం హైదరాబాద్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలంతా ఉదయం 9 తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5 ఐదు గంటల వరకు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించాలని తెలియజేశారు.



# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నిరసన

**- కేంద్ర బడ్జెట్లోఉద్యోగ కల్పన, ఉపాధి విద్యవైద్యారోగ్య ప్రాధాన్యత లేనందున నిరసన.**

కాకినాడ, ఫిబ్రవరి 5(నిజం ప్రతినిధి) : కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిషన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధ సంఘ ఆధ్వర్యంలో మద్దతుగా బుధవారం ఉదయం కాకినాడలో స్థానిక రామారావు పేట లో నిరసనలతో 4 లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతన 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు పరిమినెంట్ చేయాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక రంగాలను నిర్వహించేందుకు వేగవంతం పెంచుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయాలని, పని దినాలను పెంచాలని కుట్ర పన్నుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా కాకినాడలో మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశామని ఆయన అన్నారు. కార్మికులకు ప్రమాదకరంగా మారిన నాలుగు లేబర్ కోడ్స్ ను







తక్షణమే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, పని దినాలు పెంపుదల విరమించుకోవాలని, ప్రోవిడెంట్ ఫండ్ పెన్షన్ దారులకు పెన్షన్ పెంపుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఆయన అన్నారు. కేంద్ర బడ్జెట్లో ఉద్యోగ కల్పన, ఉపాధి అవకాశాలు, విద్యా వైద్య ఆరోగ్యం కార్మికులకు, ఉద్యోగులకు, ప్రాధాన్యత లేదని అందుకే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నిరసన తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. కేంద్రబడ్జెట్ కేటాయింపులో కార్మికులకు ఒరిగిందేమీ లేదని, తీవ్ర నిరాశ చూపించి ఆంధ్రప్రదేశ్ మరోసారి మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేతన సవరణలు చేయాలని, పిఆర్సి అమలు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, మున్సిపల్ కార్మికులకు బకాయి జీతాలు,యూనిఫారంలు, గ్లౌజులు, మాస్కులు, రైన్ కోట్స్ పనిముట్లు కొడతా తీర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, నాగేశ్వరరావు, సత్యనారాయణ, చిన్న, రాంబాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ వి మ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సాధువెల్లిలో ఉచిత వైద్య శిబిరం



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి5(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో (లక్ష్మక్కపల్లి) ఆర్ వి మ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ వి మ్ మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, కనకయ్య మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ఆయా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి మ్ వైద్య సిబ్బంది,మరియు స్థానిక డాక్టర్ మహేశ్వరం దయాకర్,కొంగరి బిక్షపతి,తిప్పారం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మార్కండేయ స్వామి రథోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి5, (నిజం చెపుతాం): గట్టుపల్ మండల కేంద్రం నిర్వహిస్తున్న శ్రీ మార్కండేశ్వర స్వామి 47వ శ జాతర రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు కంచ కట్ల సంపత్,కాంగ్రెస్ పార్టీ గట్టుపల్ మండలం అధ్యక్షులు రావుల రమేష్ రవి,మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నాగేష్,గట్టుప్పల్ మండలం బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టుప్పల్ మండల సేవల మాజీ అధ్యక్షులు ఎండి అబ్బాస్,తదితరులు,పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు కేటాయించిన భూములు పది సంవత్సరాలు దాటితే వెంటనే ఎన్ ఓ సి లు జారీ చేసి ఆదుకోవాలి

లి తాంద్రసాంబశివరావు. బాపట్ల(నిజం చెపుతాం)రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో మాజీ సైనికులకు కేటాయించిన భూములకు పది సంవత్సరాలు దాటితే ఎన్ ఓ సి ఇవ్వాలని స్పష్టమైన ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కొన్ని జిల్లాలలో అధికారులు వాటిని పాటించకుండా, మాజీ సైనికులను మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వన్ స్టేట్ వన్ అసోసియేషన్ యొక్క రాష్ట్ర స్థాయి క్రియాశీలక నాయకులు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు అన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాలో ఇలాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయి అని తెలియ జేశారు. మాజీ సైనికులకు కేటాయించిన భూములకు సమయానుకూలంగా ఎన్ ఓ సి పట్టాలు ఇవ్వనందున భూ కబ్జా దారులు ఆక్రమించుకొని మాజీ సైనికులను బెదిరించే కేసులు కూడా తమ దృష్టికి వస్తున్నట్లు తెలియ జేశారు. ప్రస్తుతం మాజీ సైనికులకు సంబంధించిన భూములపై వందల సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. చరిత్రను తిరగరాసే విధంగా మొదటి సారి మాజీ సైనికులకు న్యాయం చేసే విధంగా మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ లు వెంటనే స్పందించి మాజీ సైనికులకు కేటాయించిన భూములకు ఎన్ ఓ సి పట్టాలులు ఇప్పించ వలసినదిగా రాష్ట్ర మాజీ సైనికుల తరఫున కోరుతున్నట్లు ఎంపీటీసీ తాంద్ర తెలియ జేశారు. వన్ స్టేట్ వన్ అసోసియేషన్ ద్వారా పటిష్ఠమైన రాష్ట్ర కమిటీ ఏర్పడిన తరువాత మాజీ సైనికులకు



సంబంధించిన ఇలాంటి క్లిష్టమైన సమస్యలను మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలియ జేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాజీ సైనికులకు కేటాయించిన భూముల విషయంలో సరైన న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

# సర్వేల పేరుతో కాలయాపన తెరపైకి బీసీ అంశం

**-కులాల వారిగా నివేదిక అందించడంలో ప్రభుత్వం విఫలం**



చందుర్తి ఫిబ్రవరి 5(నిజం న్యూస్):సర్వేల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. బుధవారం మీడియా మిత్రులతో మాట్లాడుతున్న ఆయన గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సర్వే అంశాలను పక్కన పెట్టి, కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపుతుందన్నారు. స్వయాన అధికార పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్ననే ప్రభుత్వ నిర్వహించిన సర్వే తప్పుల తడకగా ఉందని తెలపడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనికీ బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. తెరపైకి బీసీల అంశాన్ని తీసుకొచ్చి కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అసలు కులాల వారీగా లెక్కలు అందించాల్సింది ఉండగా, నామమాత్రపు లెక్కలతో సరిపెడుతుంది. పార్టీలకతీతంగా బీసీలంతా ఆలోచన చేసి ఏకతాటిపై రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పిస్తూ బిసీ బిల్లును ఆమోదించేలా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి. ఎన్నికల సమయంలోనే కాకుండా మన హక్కుల కోసం పోరాడితే ఉద్యోగ ఉపాధి అవకాశాలలో నిజమైన బీసీలకు న్యాయం జరుగుతుంది.

# ఉత్సాహంగా.. ఉల్లాసంగా మోడరన్ వైబ్స్ ఫేర్ వెల్ పార్టీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్... జిల్లా ఇంచార్జ్.. ఫిబ్రవరి 5..,నిజం చెపుతాం న్యూస్..మోడరన్ వైబ్స్ పేరుతో మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ ఫేర్ వెల్ పార్టీ బుధవారం ఉత్సాహంగా.. ఉల్లాసంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ వైద్యుడు, సత్య స్కానింగ్ సెంటర్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... సానుకూల దృక్పథాన్ని అలవర్చుకుంటే విజయాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు. విద్యార్థికి పట్టుదలతో పాటు కొన్ని సందర్భాల్లో సర్దుబాటు కూడా ఉండాలని సూచించారు. అనంతరం విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ... విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం కాలేజీ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్







పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యార్థులను తరగతి గోడలకే పరిమితం చేయకుండా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారిలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ.... తమ విద్యార్థులు అకాడమిక్, కాంపిటేటివ్ పరీక్షల్లో సత్తాను చాటుకుంటూనే సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా అద్భుతమైన ప్రదర్శన చేయడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# లక్షల డప్పుల-వేల గొంతుల ప్రదర్శన వాయిదా



ఇల్లంతకుంట ఫిబ్రవరి 5(నిజం చెపుతాం ) రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మంద రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన లక్షల డప్పులు-వెయ్యి గొంతుకలు అనే సాంస్కృతిక మహాప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు మాన్యులు పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎం అర్ పి ఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రకటించారు. కనుక ఈ విషయాన్ని మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు గమనించాలని,ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని ప్రతి ఒక్క మాదిగ కుల బంధువులు గమనించగలరని కోరారుఇప్పటికే అన్ని గ్రామాల్లో వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను తేదీని మళ్ళీ ప్రకటించడం జరుగుతుందని శ్రీ కృష్ణ మాదిగ తెలిపారుఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు పట్నం మహేందర్,కాసుపాక సురేష్,మీడియా కోఆర్డినేటర్ కోలాపురం మహేశ్,పసుల వెంకటి,కాసుపాక రాములు, మోహన్.తిరుపతి,పట్నం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

**- వివిధ సబ్జెక్టుల్లో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి..**

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లకు స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**

కాకినాడ, ఫిబ్రవరి 5 (నిజం ప్రతినిధి):ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాలులతో ఇంటర్మీడియట్ ఫ్రీ ఫైనల్ పరీక్షల ఉత్తీర్ణశాతం వివరాలు, మార్చి ఒకటి నుంచి జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్



కళాశాలలో ఉన్నాయని, ఈ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియెట్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థుల విద్యా బోధనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో నేటి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి ఒకటి నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఫ్రీ ఫైనల్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా రానున్న



25 రోజులు జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులను వివిధ కేటగిరీలుగా విభజించి చదివించాలన్నారు. వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై మరింత దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తరగతులకు సెల్ ఫోన్ తీసుకువచ్చే విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిఐఈవో జీజీకే.నూకరాజు, ఆయా కళాశాలలో ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్లు నాణ్యతగా ఉండాలి

**- ఐటీడీఏ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ**

పార్వతీపురం,ఫిబ్రవరి 5(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని కొమరాడలో నిర్మిస్తున్న రెండు బీటీ రోడ్ల నిర్మాణ పనులను ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. అందులో భాగంగా దిగువ గుణద నుంచి సవర గుణద వరకు నిర్మిస్తున్న బీటి రోడ్డుతో పాటు దిగువ గుణద నుంచి బిన్నిడి వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డును సందర్శించి, నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ రహదారులు నాణ్యతగా ఉండాలని, నాణ్యత లేని రహదారులకు బిల్లులు చెల్లింపులు ఉండబోవని ఆయన ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ మణి రాజు,ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పనులను ముమ్మరంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**

కాకినాడ, ఫిబ్రవరి 5 (నిజం ప్రతినిధి):బుధవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ డ్వామా, పంచాయితీరాజ్ అధికారులు, యండిఓలతో సమావేశం నిర్వహించి జిల్లాలో నిర్వహిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన రోడ్లు, గోకులం పశువుల షెడ్లు తదితర పనులన్నిటినీ మార్చి మాసాంతానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా పారంభం కాని పనులన్నిటీని వెంటనే మొదలు పెట్టి ముమ్మరంగా నిర్వహించాలన్నారు. గ్రౌండ్ చేసిన పనుల వివరాలు, వాటికి ఎఫ్టిఓల జనరేషన్, బిల్స్ అన్ లైన్ అప్ లోడింగ్ ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని ఆదేశించారు. మంజూరు చేసిన ప్రతి పని తప్పనిసరిగా పూర్తి కావాలని, మంజూరు చేసిన ఒక్క రూపాయి కూడా వృధా కారాదని కలెక్టర్ ఖచ్చితమైన ఆదేశాలను అధికారులకు జారీ చేశారు. నిర్ధేశించుకున్న పనిదినాల లక్ష్యాన్ని సాధించేందుకు ఉపాధి పనులకు హాజరౌతున్న కూలీల సంఖ్యను రానున్న 45 రోజుల పాటు మరింత పెంచాలని సూచించారు. ఈ వారం కూలీల హాజరు శాతం ఏలేశ్వరం మండలంలో బాగుందని కలెక్టర్ ప్రసంశించి, ఉపాధి పనుల అవసరం, అవకాశం ఎక్కువగా



ఉన్న కోటనందూరు మండలంలో ఆశించిన స్థాయిలో లేక పోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేసారు. రెడ్ క్రాస్ సభ్యత్వాలు, విరాళాల సేకరణ ముమ్మరం చేయండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణ, సేవ కార్యక్రమాల నిర్వహణలో గడచిన 30 ఏళ్లుగా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తున్న ఆదర్శనీయ ఒరవడిని కాకినాడ జిల్లా కొనసాగించేలా, జిల్లా, మండల అధికారులు చైతన్యవంతమైన పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ సమావేశంలో కోరారు. సమాజ హితం, ఆపన్నుల సహాయం కోసం చేసే ప్రతి కృషి అనిర్వచనీయమైన సంతోషాన్ని, తృప్తిని అందిస్తుందని, రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణ పెద్ద స్థాయిలో చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. లక్షలు రూపాయలు విరాళాలు సేకరించిన వారిని వెండి పతంకంతోను, 2 లక్షలు ఆపై విరాళాలు సేకరించిన వారిని గోల్డ్ మెడల్ తోను రెడ్ క్రాస్ సొసైటీ సత్కరిస్తుందని కలెక్టర్ తెలియజేశారు.శివరాత్రి ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి – ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో భక్తుల రద్దీకి అనుగుణంగా సదుపాయాలు, రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సందర్శకుల కొరకు రవాణా, త్రాగునీరు, సురక్షిత స్నాన ఘట్టాలు, దుస్తుల మార్చుకునేందుకు చేంజింగ్ రూమ్ లు, మరుగుదొడ్లు, బారికేడింగ్, లైటింగ్, సూచనలు ఇచ్చేందుకు, తప్పిపోయిన వారి జాడ తెలిపేందుకు మైక్ సిస్టమ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పారిశుద్య పరిరక్షణ చర్యలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి, పంచాయితీరాజ్ ఎస్ఈ ఎవిఎస్ శ్రీనివాస్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ప్రసాద్ బాబు, యండిఓలు, ఎపిడిలు, పంచాయితీ రాజ్ ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 5: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన బుధవారం తెల్లవారు జాము నుంచి కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా 11వ సర్కిల్లో 37వ డివిజన్ అంబేద్కర్ భవనం ప్రాంతంలో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, ఇంటింటా చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఏడో సర్కిల్ అన్నమఘాటీ సెంటర్ 26 డివిజన్లలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందికి కమీషనర్ పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కెటి సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ దళే పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 05 (నిజం చెపుతాం)బుధవారం చిట్యాల సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.మార్కెట్ యార్డుకు నిత్యం ఎంతమంది రైతులు వేరుశనగ పంటను తీసుకొస్తున్నారు, వారికి ఏ విధమైన ధర లభిస్తుందని మార్కెటింగ్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ అమ్మకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. రైతులు బదులిస్తూ వాతావరణం అనుకూలించక ఈ ఏడాది వేరుశనగ నాణ్యత లోపించిందని బదులిచారు. అంతేకాకుండా తమకు మంచి ధర దక్కడం లేదని, తమ పంటకు మంచి ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ఏడాది వనపర్తి మార్కెట్ యార్డులో వేరుశనగకు మంచి ధర లభించిందని, అదే మాదిరి ఈ ఏడాది కూడా మంచి ధరకు కొనుగోలు చేస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు కలెక్టర్ కు విన్నవించారు.కలెక్టర్ స్పందిస్తూ వేరుశనగ రైతుల ఇబ్బందులను, వారికి మంచి ధర కల్పించే అంశంపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు.వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఇతర అధికారులు, రైతులు, ట్రేడర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# నాగపూర్ గ్రామంలో రెండు నెలల క్రితం పూడ్చిన శవానికి పోస్టు మార్టం

రేవల్లి మండల రిపోర్టర్ 05 (నిజం చెపుతాం) రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో రెండు నెలల క్రితం పూడ్చిన శవాన్ని బయటికి తీసి రేవల్లి మండల ఎమ్మార్వో లక్ష్మీదేవి, చిన్నం బావి ఇంచార్జ్ ఎస్ఐ జగన్ మోహన్, రేవల్లి ఏఎస్ఐ మల్లయ్య ఫోరెన్సిక్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్ట్ మార్టం నిర్వహించారు. గ్రామానికి చెందిన రేమొద్దుల లక్ష్మి భర్త ఈశ్వర్, వయస్సు 29, నాగపూర్ గ్రామం, వీరిద్దరూ 2013 సంవత్సరం లో ప్రేమ వివాహం పెద్దల సమక్షం లో చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. 1), గోవర్ధన్ (10), అక్షిత (5), గణేష్ (4). కాగా డిసెంబర్ 06 తేదీన పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని కనిపించింది. అదే రోజున దహన సంస్కారాలు పూర్తి చేశారు. మృతురాలి తల్లిదండ్రులకు చుట్టుపక్కల వారిపై అనుమానం రాగా, తేదీ 03 – 02 – 2025 రోజున రేవల్లి పోలీస్ స్టేషన్ లో మా కూతురు మృతిపై అనుమానాలు ఉన్నాయని, పోస్ట్ మార్టం నిర్వహించాలని, మృతికి గల కారణాలు తెలియాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని రేవల్లి మండల ఏఎస్ఐ మల్లయ్య తెలిపారు.



# విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలను సాధించాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 05 (నిజం చెపుతాం)విద్యార్థులు తమ లక్ష్య సాధనకు స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ విద్యార్థులకు సూచించారు.బుధవారం వనపర్తి జిల్లా పట్టణంలోని వున్న చాణక్య స్కూల్ యాజమాన్యం విన్నపం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడంతో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను , వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడంతో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు.ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో




రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని,విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు.మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు. మరియు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు.ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ, డాక్టర్ మేడమ్ ని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, చాణక్యస్కూల్ ప్రిన్సిపాల్, సాజుపాల్, చాణక్య స్కూల్ హెడ్మాస్టర్, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

# కీ.శే. మామిడి సత్యనారాయణ రెడ్డి 6వ వర్ధంతి

– ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 05 (నిజం చెపుతాం)కొత్తూరు మండలం, పింజర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పింజర్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు మామిడి సత్యనారాయణ రెడ్డి గారి 6 వ వర్ధంతి సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులను సంపాదించాలని ఉద్దేశంతో మోడల్ పేపర్స్ పంపిణీ, ఇటీవల కాలంలో తరచుగా హార్ట్ అటాక్లతో ప్రాణాలు కోల్పోతున్నారు కాబట్టి సిపిఆర్ మీద అవగాహన కల్పన, కంటి పరీక్షలను నిర్వహించి, పిల్లలకు నోట్ బుక్ లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుల సభ్యులు, రెడ్ క్రాస్ సిపిఆర్ రాష్ట్ర కోఆర్డినేటర్ రవి హీలియస్ హాస్పిటల్ ఎండి డాక్టర్ బి విజయభాస్కర్ గౌడ్, జిల్లా రిటైర్డ్ జడ్జ్ మరియు సుప్రీంకోర్టు న్యాయవాది నేరెళ్ల మాల్యాద్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా మామిడి సత్యనారాయణ రెడ్డి పరమ దించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆర్వో వర్ధంతి జరుపుకుంటున్నాం కాబట్టి ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలతో దీటుగా పోటీ ఇవ్వాలని ఇచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా రిటైర్డ్ న్యాయమూర్తి నేరేళ్ల మాల్యాద్రి మాట్లాడుతూ అమూల్యమైన సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని లక్ష్యాలు నెరవేర్చుకోవాలని తెలిపారు. మీ లక్ష్యాలను చేరుకున్నప్పుడు మీ తల్లిదండ్రులు కూడా సంతోషపడతారని తెలిపారు. కష్టపడి కాలాన్ని సద్వినియం చేసుకునే వాళ్లకు భగవంతుడు భవిష్యత్తులో మీకు మంచి బహుమతి ఇస్తాడని తెలిపాడు. డాక్టర్ బి విజయ్ భాస్కర్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిపిఆర్ మీద ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఆపదలో ఉన్న వారికి సిపిఆర్ చేసి ప్రాణం పోయాలని సూచించారు. భవాని కంటి హాస్పిటల్ ఆప్టికల్ డాక్టర్ రెడ్డి నాయక్ గారి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ప్రసన్నలక్ష్మి, ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ సరోజ, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్య నిర్వాహక సభ్యులు జ్యోతి, ప్రసన్న రాణి, ఆసిఫ్ నగర్ మండల కన్వీనర్ పి ఈ రవికుమార్, కొత్తూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, పింజెర్ల గ్రామ మాజీ సర్పంచ్ సుధాకర్, విజ్ఞాన్ స్కూల్ హుజూర్ నగర్ చైర్మన్ శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ హైదరాబాద్ సభ్యులు సువర్ణ, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, రవి హీలియస్ హాస్పిటల్ టెక్నికల్ స్టాప్, రెడ్ క్రాస్ హైదరాబాద్ సిబ్బంది వెంకట్, సత్యలక్ష్మి, విజయ్ కుమార్, సందీప్, గోపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు,పింజర్ల గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.






Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఈవీఎంల గోదాముకు పట్టిష్టమైన భద్రత

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 05 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టర్ ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు.జిల్లా కేంద్రలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘా లో ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 05 (నిజం చెపుతాం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? అని ప్రశ్నించగా.. హౌసింగ్ డిఈ బదులిస్తూ 23,20 విస్తీర్ణంలో, రూ. 5 లక్షల వ్యయంతో, సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాగా మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, హౌసింగ్ డిఇ విటోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# సోమవారం,గురువారాల్లో రెవెన్యూ మేళా

## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 05 (నిజం చెపుతాం)జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ,గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు.సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జోనల్ స్థాయి అబాకస్ లో సత్తా చాటిన బిట్స్ విద్యార్థులు



భూపాలపల్లి ( నిజం చెపుతాం) ఫిబ్రవరి 5: బ్రెయిన్ లీ అకాడమీ నర్సంపేట వారు నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ పోటీలలో స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ కి చెందిన విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జోనల్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు నేహాన్షి రావు 3వ తరగతి రెండవ స్థానం, సహృది 2వ తరగతి నాలుగవ స్థానం మరియు ధృతిపర్ణిక 4వ తరగతి ఐదవ స్థానంలో నిలిచి బహుమతులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జోనల్ స్థాయిలో బహుమతులు గెలుపొందడం చాలా గర్వకారణమని ఇలాగే ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ ఉపాధ్యాయులకు మరియు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైల్వే మూడవ లైన్ నిర్మాణంతో మానుకోట వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న రైల్వే...

**- మూడవ లైన్ నిర్మాణ%శీ% తో మానుకోటలో వాహనదారులకు మొదలైన కష్టాలు.**
**- మానుకోట పట్టణంలో ఉన్నది ఒకే రైల్వే గేట్, రెండవది ఆరో ఓ బి బ్రిడ్జి.**
**- ఐదు నిమిషాలకు ఒక గూడ్స్, ప్రతి అర్ధగంటకు ఒక ఎక్స్ప్రెస్ ట్రైన్ ఈ రూట్లో వెళ్తుంటాయి.**
**- పట్టణంలోఉన్న ఒకే రైల్వే గేటు ప్రతి పది నిమిషాలకు వేయడం వల్ల వంద లాది వాహనాలు ఇరువైపులా కిలోమీటర్ల దూరం ఆగుతున్నాయి.**
**- రైల్వే ఉన్నతాధికారులే కానీ, జిల్లా ఉన్నతాధికారులే కానీ వీరి సమన్వయం లేకపోవడం వల్ల మూడవ లైన్ నిర్మాణంతో మూతపడ్డ అండర్ బ్రిడ్జి.**
**- ఉన్న ఒక్క అండర్ బ్రిడ్జి మూతపడటంతో వాహనదారుల కష్టాలు వర్ణనాతీతం.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5,( గరుడ న్యూస్)జిల్లా హెడ్ క్వార్టర్ అయిన మానుకోట పట్టణంలో మూడవ రైల్వే లైన్ నిర్మాణం అవుతున్నందువల్ల రైల్వే అండర్ బ్రిడ్జిని మూసి వేయడం జరిగింది. వరంగల్ కు వెళ్లే రూట్ లో ఉన్న రైల్వే గేటు కు ప్రతి ఐదు నిమిషాలకు ఒక గూడ్స్ రైలు, ప్రతి అర్ధగంటకు ఒక ఎక్స్ప్రెస్ రైలు వస్తూ ఉంటాయి. దీనివల్ల సాధ్యమైనంత వరకు ఈ గేటు మూసే ఉంటుంది. ఎక్స్ప్రెస్ ట్రైన్ అయినా, గూడ్స్ రైలైన అటు కేసముద్రం దగ్గరలో, ఇటు గార్లకు దగ్గరలో ఉన్నప్పుడే మహబూబాబాద్ లో ఈ గేటును మూసి వేయడం జరుగుతుంది. అలాంటి సమయంలో గంటలకు కొద్ది వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జిని మూసివేస్తున్నామని ప్రకటనలు ఇస్తూ అండర్ బ్రిడ్జిని మూసివేశారే కానీ, వాహనదారులకు ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించలేకపోయారు. ఉన్న ఒక్క ఆర్ఓబి బ్రిడ్జి తప్పితే జిల్లా ప్రజలకు కొత్త బజారు నుండి పాత బజార్ కే కానీ, పాత బజార్ నుండి కొత్త బజార్ కే కానీ రావాలంటే ఎక్కువ మొత్తంలో ఈ రైల్వే గేట్ నే ఆశ్రయిస్తారు. చిన్న, చిన్న రైల్వే స్టేషన్లలో రైల్వే అధికారులు అండర్ టెన్నల్ లు నిర్మించడం జరిగింది. ఈ అండర్ టెన్నల్ ల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్రింది నుండి ప్రయాణం చేయడం జరుగుతుంది. అనంతరం పోయే రోడ్డుకే కానీ, వరంగల్ పోయే రూట్ లో కానీ అండర్ టెన్ నెల్స్ నిర్మించే అవకాశాలు ఉన్న మరి రైల్వే ఉన్నతాధికారులు ఎందుకు నిర్మించలేక పోయారో వారికె తెలియాలి. హబూబాబాద్ రైల్వేకు సంబంధించిన సెక్షన్ ఇంజనీర్ (పర్మినెంట్ వే), కాజీపేట లో ఉండే ఏ ఈ ఎన్ సికింద్రాబాద్లో ఉండే డి ఈ ఎన్ (డివిజినల్



ఇంజనీర్),లు వీరు అంచనాలు వేయలేదా? జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉన్న ఈ రైల్వే స్టేషన్ ఊరు మధ్యలో ఉండటం వల్ల ప్రజలు, వాహనదారులు అటు కొత్త బజారుకు, ఇటు పాత బజారుకు పోవాలంటే ఈ మధ్య గేట్ ముఖ్య ఆధారం.అలాంటిది రైల్వే ఇంజనీర్ అధికారులే కానీ, జిల్లా ఇంజనీరింగ్ అధికారులే కానీ సమన్వయంతో కలిసి చర్చించి ప్రజలకే గాని, వాహనదారులకే గాని రాబోయే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరిస్తే బాగుండే దని ప్రజలు విమర్శిస్తున్నారు. రైల్వే ఇంజనీరింగ్ అధికారులే కానీ, జిల్లా ఇంజనీరింగ్ అధికారుల సమన్వయ లోపం వల్లనే జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనేది వాస్తవం. మిగతాది రేపటి సంచికలో.

# వికసిత్ భారత్ వైపు అడుగులు....

## - నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్





నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఫిబ్రవరి 5(నిజం న్యూస్ )భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారి ఆధ్వర్యంలో నేడు అమరవీరుల స్తూపం దగ్గర నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లివరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి లి పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ..ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ తో పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు. కానీ ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించింది" అని పేర్కొన్నారు.కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విశ్వకర్మలు, మహిళలు, స్వయంసహాయక సంఘాలు, భారీ వ్యాపార సంస్థల అవసరాలు తీర్చేలా ఇండియా పోస్ట్ పనిచేస్తుందని తెలిపారు. 50 కోట్ల రూపాయలతో విద్యారంగం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు రానున్న ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులలో వైద్య సీట్లు 75 వేలకు పెంచాలనే లక్ష్యంతో వచ్చే సంవత్సరం కొత్తగా 10వేల అదనపు సీట్లు తీసుకురానున్నట్టు తెలిపారు.ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్, కమ్యూనిస్టులు, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు.12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో..... రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వద్దేపల్లి నరసింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు శీలం రాంబాబు,జుర్రు రాజు,బోడ గోల్యా,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల్లా రామచందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ, కొంపెల్లి రాజేందర్, నియోజకవర్గ బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మరియు నియోజకవర్గ బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ

**- ఏకసభ్య కమిషన్ ఏకపక్ష నిర్ణయం సబబు కాదు**
**- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమళ్ళ మహేష్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 5,( నిజం న్యూస్)రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే దళితులను విచ్ఛిన్నం చేసేందుకే ఎస్సీ వర్గీకరణ తెరమీదకి తీసుకొచ్చిందని,జస్టిస్ చంద్ర చూడ్ పీస్వావలె వ్యవహరిస్తూ దళితుల ఐక్యతను దెబ్బతీశారని జాతీయ మాల మానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమళ్ళ మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్ కుమార్ మండిపడ్డారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,ఏనమాల ప్రభాకర్ తో కలిసి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ,శాసనమండలి ఉభయ సభలలో ఆమోదించిన ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. భీమ్ కోరే గావ్ లో దళితులను విచ్ఛిన్నం చేసేందుకు పీష్వా అనుసరించారని అదే విధానాన్ని అనుసరించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రచుడ్ తీర్పు ఇచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ వేసి దళితులను సంఖ్యను తక్కువ చేసి చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్నారనివిమర్శించారు.తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దుచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, జిల్లా,పట్టణ నాయకులు కారం ప్రశాంత్,మద్దెల రమేష్.బాణాల సంజీవ పగిడిపల్లి రాములు,ఆశోద ప్రవీణ్ తోపాటు



నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పరిశీలన...

## - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఉన్న మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన నిర్మాణం జరుగుతున్న బ్లాకులను పరిశీలించారు, షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా భవన నిర్మాణ పనులను నాణ్యంగా వేగంగా పూర్తి చేయాలని, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు, ప్రస్తుతంనిర్వహించబడుచున్న కాలేజీ వసతి గృహంలో వైద్య విద్యార్థులకు త్రాగునీరు సరఫరా, విద్యుత్ సదుపాయం, తదితర సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు,సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, సంబంధిత ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 ( నిజం చెబుతాం )మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం సమర్పించిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.

# ఉప్పల్ సర్కిల్ కి ఏ ఎమ్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రంజిత్ కు అభినందనలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 ( నిజం చెబుతాం )ఉప్పల్ సర్కిల్ కి ఏ ఎమ్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రంజిత్ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .అనంతరం కార్పొరేటర్ వారికి శాలువాతో సత్కరించి ఉప్పల్ సర్కిల్లో బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల అమలు కై ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్ కి తరలిరండి

**- న్యూడెమోక్రసీ**




తిరుమలాయపాలెం ఫిబ్రవరి 5 నిజం చెబుతాం న్యూస్,,కాకరవాయి లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత వాగ్దానాలు,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామములో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ తెలంగాణ ప్రజానీకానికి ఆరు గ్యారెంటీలను హామీలు, వాగ్దానాలు ఇచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 14 నెలలు గడుస్తున్నా కూడా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు మినహా మిగిలిన ఐదు గ్యారెంటీల్లో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదన్నారు.ప్రజాస్వామిక పాలన అందిస్తామని గొప్పగా ప్రకటించి గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మాటలకే పరిమితం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పన్నెండు వేలుగా ఉన్న రైతు బంధును పదిహేను వేలు చేసి చెల్లిస్తామని,రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని ప్రకటించింది.రైతులకిచ్చే ఈ సహాయాన్ని కేసీఆర్ కాలంలో లాగానే ఐదు వేలు చెల్లించి రెండు పంటల పైసలకు ఎగనామం పెట్టిందని,ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేద ప్రజలకు నిష్పక్షపాతంగా పంపిణీ చేశారని ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని ఈ నెల 20 న చలో హైదరాబాద్ కార్యక్రమము జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో %జూ×మీా% న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్,మండల నాయకులు శ్రీనివాసరెడ్డి,పెద్ద వెంకటేశ్వర్లు,శ్రీను,లింగయ్య,సత్యం,నగేష్,తదితరులు పాల్గొన్నారు

# బీసీ, ఎస్సీ కుల జనాభాను తగ్గించి అగ్రకులాల జనాభాను పెంచారు



భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెబుతాం): సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణన మొత్తం తప్పుల తడకగా ఉందని దీన్ని బిఆర్ఎస్ పార్టీ తిరస్కరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పేరుతో చేసిన గణాంకాలకు, నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణంకాలకు పొంతనలేదని ఈ సర్వేను తాము తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. 2014లో నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా 5% శాతానికి పైగా జనాభా పెరిగినట్లు లెక్కలేసారని, బీసీ జనాభాను మాత్రం 5% శాతం తగ్గినట్లు లెక్క చూపారన్నారు, ఇది బీసీలను అణచి వేసి కుట్ర అని ఎదేవ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా నేడు జరిగిన 17 శాతంగా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చెప్పారన్నారు, అగ్రకులాలలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉపాధి పరంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏ విధంగా నష్టపోతున్నారో ఈ సర్వే తెలుపలేదని, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 85 శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని తెలిపారు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం తెచ్చుకున్నారని, ఏడు శాతం ఉన్న జనాభా కు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ ఎట్లా వర్తిస్తాయో ప్రజలు కుట్రను గుర్తించాలన్నారు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు కుల ఉద్యమాలతో పాటు రాజకీయ వాటాలను పెంచే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6/- చెల్లించాలి...

**- కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలి.**
**- సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి.**
**- సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ డిమాండ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 5, (నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే పూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. 50 ఆకులతో కూడిన కట్టకు రూ.6/- ప్రభుత్వ ధరగా నిర్ణయించాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనన్ను ఆకుసేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ను పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ కోరుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు వున్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెదార్లు, గిర్దావర్ల జీతాలు,



లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీ-పురుషలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి: శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి, అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# మంత్రి సీతక్క ప్రజా దర్బార్ కు చర్లపల్లి నాలా

## ఆక్రమణల భూ... బాగోతం...

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కు చర్యల నిమిత్తం మంత్రి సీతక్క సిఫార్సు..**
**- చొరవ కనబరిచిన యువ నేత బూడిద ప్రేమ్ కుమార్**
**- హర్షం వ్యక్తం చేసిన చర్లపల్లి కాలనీల సమాఖ్య సి సి ఎస్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 ( నిజం చెబుతాం )అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ యంగ్ లీడర్స్ బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ మంత్రి సీతక్క కు పిర్యాదుచిన్న చర్లపల్లి నుండి ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 30 లో ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు వెలిశాయిఅక్రమ కట్టడాలు కాల్వ



పక్కన నిర్మాణం జరుగుతున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారుమేడ్చల్ జిల్లా కాప్రా మండల చర్లపల్లి సర్వేనెంబర్ లో 30 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మానులపై రెవెన్యూ అధికారుల చర్యలేవి? చిన్న చర్లపల్లి నుండి ఇందిరమ్మ కాలనీ వైపు వెళుతుండగా కాల్వ పక్కన ఏకంగా కమర్షియల్ షెటర్లు వెలిశాయి దీనిమీద ఇరిగేషన్ అధికారులు చర్యలు లేవు ,?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్కన ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ చీఫ్ సెక్రటరీ మరియు రెవెన్యూ అధికారులు ఎన్నో సార్లు చెప్పినప్పటికీ కాప్రా మండలంలో మాత్రం అది జరగడం లేదు.ఏకంగా ప్రభుత్వ స్థలంలో కమర్షియల్ షెటర్లు కట్టినప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏంటో తెలుస్తుంది, కాల్వ పక్కన నిర్మాణాలు వెలిసిన ఇరిగేషన్ అధికారులు ఎందుకు స్పందించడం లేదో ? బుధవారం గాంధీ భవన్ లో నిర్వహించిన ప్రజాదర్బార్లో ఫిర్యాదు చేసిన చర్లపల్లి, లో వెంటనే అక్రమ కట్టడాలను కూల్చి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క ను కోరిన బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్.

# వర్కింగ్ జర్నలిస్ట్స్ అఫ్ ఇండియా మేడిపల్లి మండల కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా కూరెళ్ల ఉపేందర్**
**- ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 5 (నిజం చెబుతాం)వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మేడిపల్లి మండల అడహాక్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో మేడిపల్లి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మేడిపల్లి మండల అధ్యక్షుడిగా కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్, కోశాధికారిగ శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరితో పాటు ఉపాధ్యక్షులుగా చంద్ర శేఖర్, సురేష్ చౌదరి, సంయుక్త కార్యదర్శిగా నందీశ్వర్,కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకన్న ఎన్నికయ్యారు. శకరాచారి,ప్రవీణ్,నరేందర్, కిరణ్ నాయక్, ఎంఎస్ జార్జ్, కమలాకర్, ప్రకాష్, రత్నకుమార్,దీపక్, కృష్ణ, ఎల్లేష్ తదితరులు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించారు.




# మూగబోయిన గ్రంథాలయం...

**- సంవత్సరాలుగా తెరవని తలుపులు**
**- స్టోర్ రూమ్ గా లైబ్రరీ రూమ్**
**- చదలు పడుతున్న పుస్తకాలు**
**- గిరిజనులకు భారంగా మారిన పుస్తకాల కొనుగోలు**
**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం**
**- జిల్లా కలెక్టర్ జర చూడండి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయం కొన్ని సంవత్సరాలుగా తలుపులు తెరుచుకోవడం లేదు. విద్యార్థులకు అందుబాటులో తెలుగు అకాడమీ పుస్తకాలు లభించకపోవడం దూరప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు కొనుగోలు చేయలేకపోవడం షరా మామూలుగా మారింది... అందుబాటులో ఉన్న అర కొర విద్యార్థులకు అందించలేకపోవడం విచిత్రం. విద్యార్థుల భవిష్యత్తుపై ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మేధావులు. మరి ఎందుకు తలుపులు తెరుచుకోవడం లేదు ? దీనికి సమాధానం చెప్పవలసింది ఎవరు ? గిరిజన ప్రాంతంలో ఉన్నత విద్యాలయంగా కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు గ్రంథాలయం తెరవకపోతే భవిష్యత్తులో విద్యావకాశాలను విద్యార్థులు కోల్పోయే అవకాశం ఉంది. డిగ్రీ ఫైనల్ ఇయర్ అయిపోయిన తర్వాత విద్యార్థులు బిఈడి మరియు పీజీల వంటి కోర్సుల కోసం తెలుగు అకాడమీ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అటువంటి గ్రంథాలు మణుగూరు ప్రాంతంలో లభించకపోవడం అవి లభించే గ్రంథాలయం తెలుసుకోకపోవడంతో ఉన్నత విద్యా అవకాశాలను కోల్పోతున్నామని విద్యార్థులు ఎన్ని సందర్భాలలో అధ్యాపకుల దృష్టికి తీసుకువచ్చిన ఆ సమస్యకు పరిష్కారం లభించకపోగా బెదిరింపులు ఎదురవుతున్నాయి. అడ్మిషన్ల సమయంలో అద్భుతమైన లైబ్రరీ అందుబాటులో ఉందంటూ విద్యార్థులను చేర్చుకొని కనీసం విద్యార్థులకు అవసరమైన సెమిస్టర్ పుస్తకాలను సైతం అందించలేని స్థితిలో లైబ్రరీని



నిర్వహణ చేయడం చాలా బాధాకరమైన విషయం. అనేక సందర్భాలలో ఉద్యోగ అవకాశాలకు ఉన్నత విద్యకు అవసరమైన అనేక గ్రంథాలు మా లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయంటూ గొప్పగా ప్రచారం చేసుకునే వారు దానిని నిర్వహణ చేయకపోవడం విచిత్రం. కనీసం 10 సంవత్సరాలు కూడా కానీ గ్రంథాలయంలో వందల సంఖ్యలో పుస్తకాలు చదలు పట్టాయి అంటే ఎంతటి నిర్లక్ష్యం ఇక్కడ కనిపిస్తుందో ఎవరిని అడక్కున్నా మనకే అర్థమవుతుంది. ఉన్నత విద్యారంగాన్ని పర్యవేక్షించే అధికారుల సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో లైబ్రరీని నిర్వహించవలసిన వాళ్ళు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఎటువంటి పుస్తకాలు తీసుకోకుండా ఎటువంటి పుస్తకాలను లైబ్రరీ నుండి ఇష్యూ చేయకుండా అనేక సందర్భాలలో లైబ్రరీ లో నో డ్యూస్ సంతకం కావాలంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థులకు సైతం కళాశాల లైబ్రరీ ఎక్కడుందో తెలియకపోవడం విచిత్ర కరమైన విషయం. ఇటువంటి సందర్భాలలో ఎవరిని సంప్రదిస్తే న్యాయం జరుగుతుందో తెలియదని విద్యార్థులు వాపోతున్నారు. గిరిజన విద్యార్థుల కోసం ఐటిడిఏ అందించిన పుస్తకాలు సైతం విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వారిని పుస్తకాలు కొనుగోలు చేయమని ఒత్తిడి చేయడం సాధారణ అంశంగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఐటీడీఏ పీవో గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలకు మరియు ఉన్నత ఉద్యోగ అవకాశాలకు అవసరమైన గ్రంథాలను అందించడానికి సిద్ధంగా ఉన్న సంప్రదించే నాధుడే లేకుండా పోయాడు. ఐటీడీఏ పీవో అనేక సందర్భాలలో విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రంథాలయాల ద్వారానే అనేక రకాల గ్రంథాలను సేకరించి వాటి యొక్క సారాంశంతో ఉన్నత అవకాశాలు పొందవచ్చని దానికి అవసరమైన ఎటువంటి సహాయ సహకారాలు అందించడం సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తున్నారు. అంతేకాకుండా మణుగూరు ప్రాంతంలో ఒక గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఏర్పాటు చేసినప్పటికీ అది డిగ్రీ కళాశాల విద్యార్థులకు చాలా దూరాభారంగా ఉండటంతో కళాశాల లైబ్రరీ మీదనే ఆధారపడటం జరిగింది. అటువంటి లైబ్రరీ కొన్ని సంవత్సరాలుగా తెరుచుకోక పోవడంతో కొన్న పుస్తకాలు చదలు బట్టడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఎక్కడికి వెళ్లినా గిరిజన విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ఐటీడీఏ పిఓ జిల్లా కలెక్టర్ దృష్టి పెడితేనే గిరిజన విద్యార్థులకు కళాశాల లైబ్రరీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది మరి వారు స్పందిస్తారా.... గిరిజన విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తారో.... మరి వేచి చూడాలి....

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేత



మాడ్గుల (నిజం చెపుతాం): ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోవడానికి ఉపయోగపడుతుందని కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి అన్నారు. మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన డొంకి రాము కు 25 వేలు,దొంకి బాలమణికి 28 వేలు రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆ గ్రామ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి బుధవారం బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజ వర్ధన్ రెడ్డి,ఐజాక్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్..**



మాడ్గుల ఫిబ్రవరి 05 (నిజం చెపుతాం): గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కాలయాపణ చేసి, బిసిలకు 33% ఉన్న రిజర్వేషన్ 18% తగ్గించి,అటు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బిసిలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విడుతల వారిగా నెరవేరుస్తూ ప్రధాన హామీలైన ఎస్సీల చిరకాల కోరికైనటువంటి వర్గీకరణ బిల్లును,బీసీల దశాబ్దాల పోరాటానికి స్పందించి బిసీ కులగణన చేసి,చిరకాల వాంఛ 42% రిజర్వేషన్ అమలుకు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించడం పట్ల సబ్బండ వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రివర్గ ఉపసంఘానికి ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ బిల్లును ఆమోదించేందుకు కృషి చేసినటువంటి మంత్రి వర్గ ఉపసంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో కుల గణన వేడుకలు..



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 ( నిజం చెపుతాం ) : – తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణనను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నల్లగండ్ల కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ వేడుకలను శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి శ్రీ. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. దశాబ్దాలు గా అపరిష్కృతమైన ఈ సమస్యను పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గం, శాసన సభ్యుల కి ఈ సందర్భంగా బహుజనుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల తో పాటు జనాభా దామాషా ప్రకారం ప్రజా ప్రతినిధులు గా పదవులలో వాటా కల్పించిన కాంగ్రెస్ పార్టీ కి ఏ.ఐ.సి.సి ప్రధాన అధికార ప్రతినిధి రాహుల్ గాంధీ కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, సురేష్ యాదవ్, నవీన్ నేత, నరేందర్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, సత్తి రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ లతో పాటు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసిన ఎస్సీ సెల్ నాయకులు



మాడ్గుల ఫిబ్రవరి 05 నిజం చెపుతాం): ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పండి పెంటయ్య ఆధ్వర్యంలో మాడ్గుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వామి బిక్కయ్యతో కలిసి హైదరాబాదులోని స్పీకర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపినట్టు మాడ్గుల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యాచారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, ఏర్పుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు వాగు లూడు ...30 40 ట్రిప్పులు వాగుల నుండి బయటికి తవ్వకాలు

**- ఉదయం లేవగానే భయానికి గురవుతున్న మహిళలు**

**- నాకు అడ్డు ఎవరు పట్టుపడితే పైను ఐదు వేలు**





పాలేరు ఫిబ్రవరి 5 నిజం చెప్పుతం న్యూస్,, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో వాకిలి ఊడువక పాయె ముగ్గు వేయకపోయే,ఇసుక ట్రాక్టర్ల పై వెంటనే స్పందించాలని అధికారులను కోరుతున్న గ్రామస్తులు , ఉదయం వాకలి ముగ్గు వేస్తున్న మహిళల దగ్గర నుంచి ఓవర్ స్పీడ్ తో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు కాకరవాయి నుండి ముజాహిద్ పురానికి చెందిన ట్రాక్టర్లకు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు,బండికి నెంబర్ ప్లేట్లు కూడా ఉండవు,వారికి వయస్సు 14 16, వయస్సుగల పిల్లగాళ్ళు డ్రైవింగ్ చేస్తూ వాళ్ల స్పీడు ఓవర్ తో ఉండటంతో గ్రామస్తులు భయపడుతున్నారు,కాకరవాయి గ్రామంలో వాళ్ల స్పీడ్ కి ఇంటిముందు వాకలి ఊకటానికి భయపడుతున్నా మహిళలుతిరుమలాయపాలెం మండలంలో ఇతర గ్రామాలలో సిసి రోడ్లకు వెళ్తున్న ట్రాక్టర్ల అధికారులను రాజకీయ నాయకులను అడ్డుపెట్టుకొని సిసి రోడ్లకు పోయేదిరెండో మూడో ఉంటే, మిగతాయాన్ని, రఘునాథపాలెం, సుబ్బలేడు,బీరోలు, కూడలి రాయిపాడు మోతే మండలానికి ఎక్కువగా తరలిస్తున్నారు, వారి రేటు ఐదువేల నుండి ?7,000దాకా ఇతరుల దగ్గర పుచ్చుకుంటున్నారు,ఇసుక మాఫియా పై చర్యలు ఉన్నట్టా లేనట్టా, వారి వేగంనికి హద్దు లేకుండా పోతుందిఒక్కొక్క ఇసుక వాహనం ప్రభుత్వంస్టాండ్ పథకం ద్వారాతహసిల్దార్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని బుకింగ్ చేసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం కలుగుతుంది, తిరుమలాయపాలెం, మండలంలోప్రజలఇంటిసౌకర్యాలకువినియోగించుకోవచ్చుప్రభుత్వ అధికారులు ఇసుక మాఫియా పై వెంటనే స్పందించిపాలేరు వాగులో నీరు లేక భూగర్భ జలాలు తక్కువ అవుతున్న పట్టించుకోని అధికారులుఈ విధంగా కొనసాగితే, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉండవచ్చు,ఎవరి ఇష్టంగా వారు తవ్వకాలు జరుపుతుంటే రైతుకు నీరు ఎక్కడ,

# పేదలకు, కార్మికులకు ఉపయోగపడని కేంద్ర బడ్జెట్...



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 ( నిజం చెపుతాం ) : – ఎ ఐ సి టీ యుగ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ కర్ర దానయ్య. ఎ ఐ సి టీ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు మియాపూర్ డివిజన్ లో దీప్తి శ్రీనగర్ వెళ్లే కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎ ఐ సి టీ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్మిక ప్రజా వ్యతిరేకంగా ఉందని ప్రైవేటీకరణకు ఊతమిచ్చేలా విదేశీ కంపెనీలకు పెంచే విధంగా బడ్జెట్ ఉన్నదని, ఆదాయం పెరగాలంటే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని,రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ. 26వేల కనీస వేతనం గురించి బడ్జెట్లో లేకపోవడం దుర్మార్గం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న 60 శాతం జనాభా రైతులకు కార్మికులకు ఉపయోగ లేని బడ్జెట్, ఇది ముమ్మాటికి కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయం పెంచకుండా,నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడకుండా, మరి ఏ విధంగా ఉందంటే జరగబోయే ఎన్నికలు దృష్ట్యా ఢిల్లీ, బీహార్ లాంటి రాష్ట్రాల్లో ఉన్న ఉద్యోగుల ఓట్ల కోసమే దృష్టి పెట్టుకుని 12 లక్షల లోపు వారికి ఇన్కమ్ టాక్స్ రద్దు అనే నిర్ణయాన్ని తీసుకున్నారని,దీనివల్ల ఒరిగేది ఏమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక,పేద ప్రజల అనుకూలంగా బడ్జెట్ను రూపొందించాలని,లేనిపక్షంలో కార్మిక,ప్రజా వ్యతిరేక బడ్జెట్ను సంపదన సృష్టించే కార్మికులను మోసం చేస్తే, తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ప్రజా సంఘాల నాయకులు కార్మికుల,పేద ప్రజలపక్షాన డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి (యు పి ఎన్ యం )రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్, ఏఐఎఫ్డి డబ్ల్యు మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, ఏఐఎఫ్డి వై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్ ఎ ఐ సి టీ యు గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జి శివాని, బి కే నారాయణ, కోడిపాక రాజు,దేవేందర్, రాజు రాములు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేల గొంతులు....



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 ( నిజం చెపుతాం ) : – లక్ష డప్పులు వేల గొంతుకలు మాదిగ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కృష్ణ మాదిగ కి సంపూర్ణ మద్దతు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు ఎస్సీ టీవీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , యాదవ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శెట్టి వంశీ మోహన్ యాదవ్. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పూర్తి మద్దతు తెలియజేసి సామాజిక న్యాయమే మా దారి అని రాజ్యాంగ బద్ధంగా అభివృద్ధి ఫలాలు దేశ ప్రజలందరికీ ముఖ్యంగా పేదల వరకు చేరాలని కోరడం జరిగింది గత 30 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అంగీకరించి ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పినందుకు కృష్ణ కి శుభాకాంక్షలు ఇకముందు మీ ఉద్యమానికి జేఏసీ చైర్మన్గా ఎల్లవేళలా పూర్తి మద్దతు చేస్తానని బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ద్వారా తెలుపడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిజెపి మద్దతు తో కాంగ్రెస్ ప్రభుత్వం %బాజ% వర్గీకరణ చేపట్టినందుకు సంతోషం. ఇప్పుడు కూడా ఎస్సీ ఎస్టీ కులాల్లో అధిక శాతం నిరుపేదలు పేదలే ఉన్నారు సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం రాజ్యాంగపరంగా రాలేదు. 75 సంవత్సరాల కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు పేదలు ఎక్కువగా ఉన్నారు. కృష్ణ మాదిగ కి పూర్తి మధ్య తెలియజేస్తూ మరియు ఇకముందు సామాజిక న్యాయం కొరకు జేఏసీగా కలిసి పోరాటం చేస్తామని తెలియజేశారు కార్యక్రమంలో జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శక్తి వంశీ మోహన్ యాదవ్, గౌడ సంఘం రాష్ట్ర కన్వీనర్ కృష్ణ గౌడ్, రాష్ట్ర ఎస్సీ కన్వీనర్ జక్కుల నర్సింగ్ రావు, రాష్ట్ర ఎస్టీ కన్వీనర్ వెంకట్, మైనార్టీ కన్వీనర్ ఎండి కమర్ పాషా, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కన్వీనర్ రమేష్, రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ అశోక్, మేదరి సంఘం రాష్ట్ర కన్వీనర్ ముకుందం, బెస్త సంఘం రాష్ట్ర నాయకులు అంజయ్య, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల జాతీయ అధ్యక్షులు విజయభాస్కర్, బీసీ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొని మంద కృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ పోరాటానికి మద్దతు తెలియజేశారు.

# బోగస్ ఓట్ల ఏరివేత కలిసి చేపడుదాం..

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు బీఆర్ఎస్ నేత రాజా వరప్రసాద్ పిలుపు**



షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 5 తెలంగాణలోని ఏదైనా ఒక మండలాన్ని గాని, ఒక పట్టణాన్ని గాని, ఒక గ్రామాన్ని గానీ నమూనాగా తీసుకొని బోగస్ ఓట్ల ఏరివేతను చేపడుదాం.. మీరు మాట్లాడింది వాస్తవమని తేలితే మీ కార్యాలయం ముందు నా ముక్కు భూమికి రాస్తానని సవాల్ చేస్తున్నాను అంటూ తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సవాల్ విసిరారు. షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కులగణనకు సంబంధించిన విషయం మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో బీఆర్ఎస్ పార్టీ లక్షలాది దొంగ ఓట్లను చేర్పించిందని మాట్లాడ్డం అత్యంత ఆక్షేపణీయం అనీ ఎమ్మెల్యే గారూ తొమ్మిది నెలల క్రితం జరిగిన ఎంపీ ఎన్నికల్లోని ఓటర్ల జాబితాతో కూడా కులగణన సర్వే సరిపోలడం లేదు. పైగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సీట్లు గెలిచింది బీఆర్ఎస్ పార్టీ ఒక సీటు కూడా గెలవలేదు. మీరన్నదే వాస్తవం అయితే అన్ని సీట్లు బిఆర్ఎస్ పార్టీ గెలిచేది కదా.. పకడ్బందీగా నిర్వహించామని మీరు చెబుతున్నా.. నాలాంటి వాళ్ల దగ్గర కూడా ఫోన్ ద్వారానే సమాచారం తీసుకొని వాళ్లే సంతకాలు పెట్టుకున్నారు. ఇది వాస్తవం పరిపాలన మీద పట్టు లేకుండా, వ్యవస్థను గాలికి వదిలి, తమ పొరపాట్లను ఎత్తి చూపిన కుల సంఘాలు, ప్రతిపక్ష పార్టీలపై బురద జల్లడం మీ హోదాకు సరికాదు. వీర్లపల్లి శంకర్ మాట్లాడిన మాటల్లో ఏ మాత్రం వాస్తవమున్నా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని లక్షల బోగస్ ఓట్లను బిఆర్ఎస్ పార్టీ చేర్పించిందో బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. సొంత పార్టీ ప్రజా ప్రతినిధుల్నే ఒప్పించుకోలేని తలతిక్క సర్వే చేసి అదే వాస్తవం అని చెప్పడం ప్రజల్ని మోసం చేయడమే అంటూ రాజా వరప్రసాద్ విమర్శించారు..

# మాడ్గులలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మాడ్గుల ఫిబ్రవరి 05 (నిజం పుతాం): మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రివర్గంతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆమోదించిన సందర్భంగా మాడ్గులలొ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు స్వామి బిక్కయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్టు రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,సూదిని గోవింద్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు ఆర్ఎంపీ డాక్టర్ అన్నేపాక విజయ్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అన్నే పాక శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీ లో ప్రతిపాదించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### - డిసిసిబి డైరెక్టర్ ,పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు




తుంగతుర్తి ఫిబ్రవరి 5 నిజం చెపుతాంఏబిసిడి వర్గీకరణ భారత దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని డిసిసిబి డైరెక్టర్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ అహర్నిశలు చేసిన పోరాట ఫలితమే నేడు ఏబిసిడి వర్గీకరణకు నాంది పలికిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లతో నేడు అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. అసెంబ్లీలో వర్గీకరణ ప్రతిపాదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాదిగ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ దాసరి శ్రీను మాచర్ల అనిల్ క్యాస్ట్రో దాసరి శ్రీను పోలేపాక అంజయ్య నాగరాజు మిట్ట గడుపుల అనూక్ ఆకారపు సైదులు ఆకారపు ఎల్లయ్య ఆకారపు ముత్తి లింగం గుండ గాని సుధాకర్ ఎన్ ఎస్ యు ఐ యువజన నాయకులు ప్రవీణ్, కొమ్ము జనార్ధన్ బొంకురి నాగయ్య వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

హుజూర్ నగర్ ఫిబ్రవరి 5 నిజం చెపుతాం న్యూస్ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్ చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన హుజూర్నగర్ ఆర్డీఓ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50% చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, అలాగే ఎంతో కాలంగా బీసీలు ప్రధానంగాడిమాండ్ చేస్తున్నట్లుగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోటతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరినప్పటికీ కేంద్రం పెడచెవిన పెట్టిందని, నిన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధంగా 56% గా ముస్లింలతో కూడిన బీసీల జనాభా ఉన్నదని అంతే అదే జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 56% రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని, బడ్జెట్లో కూడా నిధులు జనాభా ప్రాతిపదికగా కేటాయించాలని ఉపాధి అభివృద్ధికి ఖర్చు చేయాలని సబ్సిడీ రుణాలను మృత్తిదారులందరికీ అందించాలని ఆయన కోరారు. బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలుచేయాలని ముఖ్యంగా ముఖ్యంగా అన్ని జిల్లాల్లో బీసీ భవన్ లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కందుల వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దొంతగాని సత్యనారాయణ గోపన బోయిన వెంకటేశ్వర్లు జక్కుల రమేష్ జక్కుల అంజయ్య కర్నె శ్రీనివాస్ జక్కుల రమణ పాల్గొన్నారు

## సైట్ టీబి ఇంజక్షన్‌తో క్షయ నిర్ధారణ

### - ఎం- హెచ్ ఓకోటాచలం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 5 నిజం చెపుతాం న్యూస్ సైట్ టీబి ఇంజక్షన్ తో క్షయ వ్యాధి నిర్ధారణలో మరింత వేగం పుంజుకోనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. ఈరోజు లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నిశ్చయ్ సివిర్ క్యాంపు నందు జిల్లాలో తొలిసారి సైట్ టిబి ఇంజక్షన్ ను ప్రారంభించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా వ్యక్తులను గుర్తించడంలో మరింత ఉపయోగకారిగా సైట్ టీబీ ఇంజక్షను ఉంటుందన్నారు.మన జిల్లాలో టీబీ నిర్ధారణకు కళ్లపరీక్ష, ఎక్స్ రే ద్వారానే కాక సైట్ టిబి ఇంజక్షన్ ద్వారా రోగి యొక్క సంబంధిత వ్యక్తులకు వ్యాధి సోకిందా లేదా అనే విషయాన్ని త్వరగా తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నాజియా తబుస్సం, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జయ మనోరి, పల్మనాలజిస్ట్ డాక్టర్ పాపిరెడ్డి,వైద్యాధికారులు డాక్టర్ వేణుగోపాల్ నాయక్ , డాక్టర్ పుష్పలత, సి హెచ్ ఓ లు పద్మ, మనోహర రాణి, జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్ మాధవ్,వైద్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ మమత, శ్రీనివాస్ ,రమేష్ ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి మార్కులు సాధించాలి

తుంగతుర్తి ఫిబ్రవరి 5 నిజం చెపుతాంప్రభుత్వ పాఠశాల విద్యార్థులు లైన్స్ క్లబ్ అందిస్తున్న ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించినప్పుడే గుర్తింపు లభిస్తుందని లైన్స్ క్లబ్ ఆర్సి న్యాయవాది గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో సూర్యాపేట లైన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత మెటీరియల్ను పెన్నులు డిక్షనరీ పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు, క్రీడా రంగాలను రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు.త్వరలోనే జిమ్స్ సెంటర్ను స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు చేతుల మీదుగా అందజేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మెంబర్

## తొగర్రాయి గ్రామంలో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం

### - అంగన్వాడి ఒకటవ సెంటర్ అంగన్వాడి టీచర్ కొండపల్లి మణెమ్మ

కోదాడ రూరల్ న్యూస్ తొగర్రాయి, ఫిబ్రవరి 05 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో అంగన్వాడీ 1వ సెంటర్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వసంత పంచమి చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు సందర్భంగా తొగర్రాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1 వ టీచర్ కొండపల్లి మణెమ్మ ఆధ్వర్యంలో కలకొండ శ్రీమాన్ రావు తల్లిదండ్రులు సుగుణ, వెంకటేష్. కొండపల్లి శ్రీహన్స్ శ్రీకాంత్, సౌజన్య. కొండపల్లి సంసోను మధు, మహేశ్వరి. కొండపల్లి బ్యులా వీరబాబు, స్వరూప. కందుల హర్ష విహాన్ నరసింహారావు, అనూష. మంద ద్రాక్షావల్లి నరేష్, కరుణాలత.



ఎలమర్తి మహి కనకయ్య, లక్ష్మి. ఈ కార్యక్రమంలో తల్లులు, వారి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,అత్తలు ఈ కార్యక్రమానికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు



ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్ కొండపల్లి మణెమ్మ , ఆయా చిన్న పంగు సంతోషమ్మ వాళ్ల చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 5 నిజం చెపుతాం న్యూస్ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్నగర్ సీఐ.చరమంద రాజు ఎస్సైముత్తయ్య మండల పరిధి లోని లింగగిరి ప్రభుత్వ పాఠశాల లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతాఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారుసైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100కు సమాచారం



ఇవ్వాలని తెలిపినారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలనుడిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్ లకు



దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసు ఏఎస్ఐ.రమేష్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ జహీరుద్దీన్, హోం గార్డ్ గురువయ్య, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య గురులింగం, ఈశ్వర చారి, కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్పందన నాట్య కళామండలి అధ్వర్యంలో పాటల పోటీలు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 5 నిజం చెపుతాం న్యూస్ స్పందన నాట్య కళామండలి అధ్వర్యంలో మహా శివరాత్రి పండగ సంధర్భంగా ఫిబ్రవరి 23న గాన గంధర్వుడు శ్రీ ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్ధం పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పందన నాట్య కళామండలి అద్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణబాబు తెలిపారు. బుదవారం పాటల పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూపాటల పోటీలలో పాల్గొనే కళాకారులు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలకే ప్రాధాన్యత ఇవ్వబడును. విజేతలకు మొదటి బహుమతి రూ.10000, రెండవ బహుమతి రూ.8000 మూడవ బహుమతి రూ.6000 నాల్గవ బహుమతి రూ.4000 ఐదవ బహుమతి రూ.2000 ఇవ్వబడును. ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటలు కాకుండా ఇతర గాయకుల కు చెందిన పాటలు పాడిన వారికి 5 గురికి జ్యూరీ, 10 మందికి కన్సోలేషన్ తోపాటు 10 ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు కొట్టు బాబు తెలిపారు. ఇట్టి పాటల పోటీలలో పాల్గొనే కళాకారులు ఎంట్రీ ఫీజు రూ.150 లు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు83411 0919770134 60121 9396768922 లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన నాట్య కళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టె రామయ్య, ప్రధానకార్యదర్శి ధూళిపాళ రామక్రిష్ణ ప్రసాద్, ప్రచారకార్యదర్శి గోపనబోయిన వేంకటేశ్వర్లు, కోల శ్రీను, చిలకరాజు లింగయ్య, నలమాధ శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## ఏ ఎస్ఐగా ప్రమోషన్ పొందిన అబ్దుల్ ఖయ్యాం

కోదాడ రూరల్ న్యూస్ ఫిబ్రవరి 05 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణం లోనీ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖయ్యాం ఏ ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తోటి సిబ్బంది కలిసి బుధవారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కోదాడ ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యాం ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, షేక్ అజహర్ బాబా, షేక్ పాసి, మొహమ్మద్




ఇమ్రాన్, అతర్ బాబా, మహమ్మద్ సక్సేనా, చిత్తలూరి అన్వేష్, మీగడ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగివుండాలి



### - కోదాడ ట్రాఫిక్ పట్టణ ఎస్సై మల్లేష్

కోదాడ న్యూస్ ఫిబ్రవరి 05 ( నిజం చెపుతాం )వాహనదారులు తప్పనిసరిగా ధ్రువ ప్రతాలను, డ్రైవింగ్ లైసెన్స్, కలిగి ఉండాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సూచించారు. ధ్రువ పత్రాలు లేని వాహనాల గురించి బిఎస్ఎన్ఎల్ టాక్సీ స్టాండ్ వద్ద బుధవారం అవగాహన కార్యక్రమం. నిర్వహించారు వాహనాలు నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ధ్రువపత్రాలను దగ్గర ఉంచుకోవాలని అన్నారు.వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తెచ్చుకోవాన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు, ఏఎస్ఐ ఖయ్యూం, హోంగార్డులు తిరుపతి, శ్రీనివాస్ పోలీసు సిబ్బంది, బిఎస్ఎన్ఎల్ టాక్సీ స్టాండ్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి జ్కె కొట్టిన ఢిల్లీ ఓటర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 ( నిజం చెబుతాం )దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారబోతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి. దేశంలో బీజేపీ ఆధిపత్యానికి కట్టడి వేయాలని కంకణం కట్టుకున్న కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి భవిష్యత్తుపై కూడా ఈ ఎన్నికల ఫలితాల ప్రభావం ఉండనుంది. హోరాహోరీగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలపై పీపుల్స్ పల్స్, కొడిమో సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఎగ్జిట్ పోల్లో ఆసక్తికరమైన అంశాలు వెలువడ్డాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బీజేపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ల మధ్య త్రిముఖ పోటీ జరిగినా ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యనే ఉంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంపైగా అధికారంలో ఉన్న ఆప్కు ఈ సారి భంగపాటు కలిగి, అధికారానికి 27 ఏళ్లు దూరంగా ఉన్న బీజేపీకి గెలిచే అవకాశాలున్నట్టు ఎగ్జిట్ పోల్లో వెల్లడైంది.జాతీయ రాజకీయాలకు గుండెకాయ లాంటి ఢిల్లీ ఎన్నికలను అంచనా వేయడానికి గత నెల రోజులుగా ట్రాకర్ పోల్స్ నిర్వహిస్తున్న పీపుల్స్ పల్స్, కొడిమో సంస్థలు ఎన్నికలు జరిగిన ఫిబ్రవరి 5వ తేదీన ఎగ్జిట్ పోల్ చేపట్టింది. బీజేపీ 51 -60 స్థానాలు, ఆప్ 10 -19 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్టు ఎగ్జిట్ పోల్లో తేలింది. ఢిల్లీలో ఉనికి కోసం పోరాడుతున్న కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదని వెల్లడయ్యింది. బీజేపీకి 48.5 నుండి 52.5 శాతం ఓట్లు, ఆప్కు 36.5 నుండి 40.5 శాతం ఓట్లు, కాంగ్రెస్కు 6.5 నుండి 8.5 శాతం ఓట్లు, ఇతరులకు 3.1 నుండి 5.1 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. సీట్లు, ఓట్లలో ఆప్ వెనుకబడినా ఢిల్లీలో ఇప్పటికీ ఆప్ అధినేత కేజ్రీవాల్కే ప్రజాదరణ కనిపిస్తుంది. ఆప్ ప్రకటించిన పలు పథకాలు, వరాలతో మహిళా ఓటర్లు ఆప్ వైపు మొగ్గు చూపుతున్నారు. మహిళా ఓటర్లలో ఆప్కు 50.20 శాతం, బీజేపీకి 41.90, కాంగ్రెస్ కు 6.10, ఇతరులకు 1.90 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉండడంతో మహిళా ఓటర్లలో ఆప్ బీజేపీపై 8.3. శాతం ఓట్ల ఆధిక్యతను కనబరుస్తోంది. పురుష ఓటర్ల నాడిని అంచనా వేస్తే బీజేపికి 53 శాతం, ఆప్ కు 35 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. అగ్రవర్ణాల వారు, ఓబీసీలు బీజేపీకి మద్దతిస్తున్నారు. దళితులు, ముస్లింలు, సిక్కులు, జాతవ్, చమార్, వాల్మీకి సామాజిక వర్గాల ఓటర్లు ఆప్వైపు మొగ్గు చూపుతున్నారు. సామాజిక వర్గాలను పరిశీలిస్తే బ్రాహ్మణులు, రాజ్పుత్లు, జాట్లు, బనియాలు, అగర్వాల్, కశ్మీర్ పండిట్లు, గుప్త సామాజిక ఓటర్లు బీజేపీ వైపు ఉన్నారు. ఆప్కు 70.5 శాతం ముస్లింల, 54.2 శాతం సిక్కుల మద్దతు కనిపిస్తుంది. దేశ రాజధాని ఢిల్లీ లో అన్ని రాష్ట్రాల, ప్రాంతాల ప్రజలు నివసిస్తుండడంతో మినీ ఇండియాగా పిలుస్తారు. అందుకే జాతీయ రాజకీయాలకు, ఢిల్లీ రాజకీయాల మధ్య కొంత సారుప్యత కనిపిస్తుంది. బీజేపీకి పూర్వాంచల్, ఢిల్లీ స్థానికులు, ఉత్తరాదికి చెందిన ప్రజలు ప్రధానంగా యూపీ, బీహారీలు, హర్యానాకు చెందిన వారు , పాహడి, ఈశాన్య ప్రాంతాల ప్రజలు మద్దతిస్తుండగా, పంజాబీలతో పాటు దక్షిణాది ప్రజలు ఆప్ వైపు ఉన్నారు. మధ్య తరగతి, ధనవంతులు బీజేపీకి, పేద ప్రజలు ఆప్కి మద్దతుగా ఉన్నట్టు ఎగ్జిట్ పోల్లో తేలింది. ఢిల్లీ ఓటర్లు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు విలక్షణమైన తీర్పు ఇస్తుండడంతో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం వచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని కూడా బీజేపీ వదులుకోలేదు. 2014, 2019, 2024 లోక్సభ ఎన్నికల్లో ఢిల్లీ లోని మొత్తం 7 ఎంపీ సీట్లను గెలిచిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి అధికారానికి దూరమవుతోంది. పాతికేళ్లకు పైగా ఢిల్లీ గద్దెకు దూరంగా ఉన్న బీజేపీ ఇప్పుడు పోల్ మేనేజ్మెంట్ను పటిష్టంగా నిర్వహించింది. మైక్రోలెవల్లో ఇంటింటికీ పార్టీ కార్యకర్తలు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించి ప్రచారం చేయడంతో ఆ పార్టీకి కలిసి వచ్చింది. లోక్సభ ఎన్నికలు ముగిసిన వెంటనే ఆర్ఎస్ఎస్తో పాటు ఢిల్లీ పరివార్ అసెంబ్లీ ఎన్నికల లక్ష్యంగా ఢిల్లీ లోని పలు కాలనీల్లో, మురికివాడ ప్రాంతాల్లో పర్యటిస్తూ వేలాదిగా చిన్న చిన్న సమావేశాలను నిర్వహించి ప్రజలకు చేరువవడం బీజేపీకి లాభించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ లో పెద్దఎత్తున 'పరివర్తన్ ర్యాలీ'లు చేపట్టి 'ఆప్దా నహీ సహేంగే, బదల్ కర్ రహేంగే' (విఫలమైన ఆప్ని ఇక సహించేది లేదు, మార్పు తీసుకొద్దాం) అని ఇచ్చిన పిలుపు ఓటర్లపై ప్రభావం చూపింది. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన లిక్కర్ స్కాం, ఈ కేసులో ఆప్ చీఫ్ కేజ్రీవాల్ జైలుకెళ్లడంతో పాటు శీష్మహల్ అవినీతి అంశాన్ని కూడా బీజేపీ అస్త్రాలుగా చేసుకోవడంతో బీజేపీకి లాభించింది. ప్రజాకర్షణ పథకాలతో ఆప్కు పేద మధ్య తరగతి వర్గాల్లో ప్రజాదరణ ఉన్నా స్థానిక సమస్యలు ఆ పార్టీకి నష్టం చేకూరుస్తున్నాయి. తాగు నీటి కొరత, పాడైన రహదారులు, ప్రజా రవాణాలో పలు సమస్యలతో పాటు ఆప్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత బీజేపీకి ప్లస్ పాయింట్లయ్యాయి. నియోజకవర్గాల వారిగా విఫలమైన ఆప్ ఎమ్మెల్యేలపై 'చార్జి షీట్లు' విడుదల చేస్తూ బీజేపీ ప్రచారం చేయడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత రెట్టింపయ్యింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజకీయ ఒత్తిడితో కేసులు బనాయించి ఆప్ నేతలను వేధిస్తుందని ఆప్ పెద్ద ఎత్తున ప్రచారం చేసి సానుభూతి పొందేందుకు ప్రయత్నించినా, అది ఆశిం చిన మేరకు నెరవేరినట్టు కనిపించలేదు. మూడు సార్లు సీఎంగా బాధ్యతలు నిర్వహించిన కేజ్రీవాల్కు ప్రజాదరణ ఉన్నా పార్టీలో ఇతర నేతలు ఆ స్థాయిలో లేకపోవడం కూడా ఆప్కు నష్టం చేకూర్చింది. 'ఇండియా' గ్రూపులో ఆప్, కాంగ్రెస్ పార్టీలు భాగస్వాములైన అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేస్తుండడంతో ఆప్కు నష్టం కలుగుతోంది. ఆప్కు వెనుదన్నుగా నిలుస్తున్న ముస్లిం, దళిత ఓట్లను కాంగ్రెస్ చీలుస్తుండడంతో ఆప్కు నష్టం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ లో గతంలో ఘనమైన చరిత్ర ఉన్నా, 2013లో ఆప్ రాజకీయ ప్రవేశంతో పార్టీ మూలాలకే ప్రమాదం ఏర్పడింది. 1998 నుండి 2013 వరకు 15 ఏళ్లకు పైగా నిరాటంకంగా షీలా దీక్షిత్ నేతృత్వంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రస్తుతం ఉనికి కోసం పోరుడుతోంది2013 ఆప్ రాజకీయ అరంగేట్రంతో కాంగ్రెస్ మూడో స్థానానికే పరిమితమై ఆప్, బీజేపీ ప్రధాన ప్రత్యర్థులుగా మారాయి.